క్లుప్తంగా

నేడు, రేపు బస్‌పాస్ కౌంటర్‌లకు సెలవు

కనిగిరిరూరల్: నూతన విద్యా సంవత్సరంలో విద్యార్థులకు బస్ పాస్‌లు ఇవ్వడానికి కొత్తగా సాఫ్ట్‌వేర్ డౌన్లోడ్ చేస్తున్నందున కనిగిరి డిపోలో ఈ నెల 12,13 తేదీల్లో బస్ పాస్‌లు జారీ జారీ ఇవ్వడం లేదని డీఎం మహమ్మద్ సయానా బేగం తెలిపారు. ఈ నెల 14 నుంచి బస్‌పాస్‌లు ఇస్తామన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విద్యా సంస్థలు విషయాన్ని గమనించి శనివారం నుంచి రావాలని కోరారు.

పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ


విత్తనాలు అందజేస్తున్న వేలం నిర్వహణధికారి శ్రీనివాసరావు

టంగుటూరు: ఏరువాక పౌర్ణమి సందర్భంగా మండలంలోని సాదువారిపాలెం, మల్లవరప్పాడు, కారుమంచి గ్రామాల్లో ఐదుగురు రైతులకు నవధాన్యాల పచ్చిరొట్టె విత్తనాలను పంపిణీ చేసినట్లు వేలం నిర్వహణాధికారి ఏ శ్రీనివాసరావు తెలిపారు. రసాయనిక ఎరువులు విచ్చలవిడిగా వాడటం వల్ల భూమి సారం కోల్పోతుందని, రైతులంతా పచ్చిరొట్టె పంటలు వేసుకొని వాటిని కలియదున్నడం వల్ల సేంద్రియ కర్బనశాతం పెరిగి నేలలు సారవంతమవుతాయన్నారు.

కూలి బకాయిలు వెంటనే విడుదల చేయండి


ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘ నేతలు

కొండపి: ఉపాధి హామీ కూలీలకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కేజీ మస్తాన్ డిమాండ్ చేశారు. మండలంలోని కట్టవారిపాలెం, గోగినేనివారిపాలెం గ్రామాల్లో పర్యటించి కూలీలతో మాట్లాడారు. మూడు నెలలుగా వేతనాలు ఇవ్వకుంటే వారు ఎలా బతకాలని ప్రశ్నించారు. ఉపాధి హామీ చట్ట ప్రకారం పని చేసిన 15 రోజుల్లో వేతనాలు ఇవ్వాల్సి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపాధి హామీ కూలీలు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

పాఠశాలలకు బుక్స్ పంపిణీ


బుక్స్ అందజేస్తున్న ఎంఈఓ రమణయ్య

హనుమంతునిపాడు: మండలంలోని ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు బుధవారం ఎంఈఓ ఎస్ .రమణయ్య, జి .పెద్దిరాజు పాఠ్యపుస్తకాలు, దుస్తులు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలానికి సరిపడినన్నీ పాఠ్యపుస్తకాలు, యూనిఫాం వచ్చినట్లు తెలిపారు.

224 బేళ్లు తిరస్కరణ


కొండపిలో వేలం నిర్వహిస్తున్న అధికారులు

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో బుధవారం నిర్వహించిన వేలంలో 224 బేళ్లు తిరస్కరణకు గురైనట్లు వేలం నిర్వహణ అధికారి జి. సునీల్‌కుమార్ తెలిపారు. క్లస్టర్ పరిధిలోని కోయవారిపాలెం, ధర్మవరం, ముక్కోడిపాలెం, తాటాకులపాలెం, వెంకటకృష్ణాపురం గ్రామాలకు చెందిన రైతులు 844 బేళ్లను తీసుకురాగా 620 బేళ్లను కొనుగోలు చేశారు. గరిష్ట ధర రూ.280, కనిష్ట ధర రూ.180, సరాసరి ధర రూ.249.24గా నమోదైంది. వేలంలో 20 కంపెనీలు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

టంగుటూరు: కోర్టులో విచారణలో ఉన్న ఎస్సీ, ఎస్టీ కేసులో రాజీకి రావాలంటూ దాడి చేసిన నిందితులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైంది. కేసులో రాజీకి రావాలంటూ కట్టా ఆదినారాయణ, అతని కుటుంబ సభ్యులపై దాడి చేసి దూషించారు. దీనిపై మాలమహానాడు అధ్యక్ష, కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవిలు బాధితుల అండగా ఉండి ఫిర్యాదు చేశారు. అయితే నిందితులకు అండగా టీడీపీ నాయకులు వత్తాసు పలకడంతో పోలీసులు కేసు నమోదు చేసేందుకు తాత్సారం చేశారు. బాధితులను సైతం బెదిరించే ప్రయత్నం చేసినట్లు తెలిసింది. ఈ క్రమంలో మాలమహానాడు నేతల పోరాటంతో దీంతో పమిడి వేణు, వేజెండ్ల ప్రసాదు, పమిడి నాగేశ్వరావులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు.


పామూరు నుంచి తరలివెళుతున్న నేతలు


హనుమంతునిపాడు నుంచి పోరుబాటకు వెళుతున్న నేతలు


కనిగిరి నుంచి ట్రాక్టర్లలో పెద్ద ఎత్తున తరలివెళుతున్న రైతులు

అందరి చూపు పొదిలి వైపే..!

- అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లిన పార్టీ శ్రేణులు
- వాహనాలతో కిక్కిరిసిన కనిగిరి– పొదిలి రోడ్డు
- హోరెత్తిన జై జగన్ నినాదం


సింగరాయకొండ నుంచి మాజీ మంత్రి సురేష్ ఆధ్వర్యంలో తరలివెళ్లిన పార్టీ శ్రేణులు


కనిగిరి నుంచి పార్టీ శ్రేణులతో పోరుబాటకు వెళుతున్న దద్దాల, ఇతర నేతలు

కనిగిరిరూరల్: పొగాకు రైతులకు మద్దతుగా వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన పోరుబాట కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున శ్రేణులు తరలివెళ్లాయి. ఆరు మండలాల నుంచి వచ్చిన పార్టీ శ్రేణులకు, రైతులకు మండలంలోని నందనమారెళ్ల గుడి వద్ద అల్పాహార విందును దద్దాల నారాయణ యాదవ్ ఏర్పాటు చేశారు. అనంతరం దద్దాల పార్టీ నేతలతో కలిసి ర్యాలీగా పొదిలికి వాహనాల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందన్నారు. ఏడాది పాలనలో రాష్ట్రంలో రైతాంగం తల్లడిల్లిపోతుందన్నారు. పొగాకు రైతులకు అండగా ఉండేందుకు జగన్‌మోహన్‌రెడ్డి పోరుబాటకు శ్రీకారం చుట్టారన్నారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ ఫార్, జెడ్పీటీసీ సంఘ అధ్యక్షుడు గుంటక తిరుపతి రెడ్డి, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, గంగసాని హుస్సేన్‌రెడ్డి, అవుల భాస్కర్‌రెడ్డి, సూరసాని మోహన్ రెడ్డి, కటికల వెంకటరత్నం, డాక్టర్ నాయబ్ రసూల్, ఎస్‌కే జిలానీబాషా, జి. ఆదినారాయణరెడ్డి, తమ్మినేని సుజాతరెడ్డి, ఎం నాగమణి, అవుల కృష్ణారెడ్డి, పాలక సిద్దారెడ్డి, శ్రీహరిరెడ్డి, వైస్ చైర్మన్లు ఆర్ మాణిక్యరావు, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, శిగా కృష్ణారావు, రామనబోయిన శ్రీను, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, పార్టీ మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వెలిగండ్ల,(కనిగిరిరూరల్): జగనన్న రైతు పోరుబాటలో పాల్గొనేందుకు పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. నాయకులు తాతపుడి సురేష్, వై నాగూర్ యాదవ్, తాతపుడి నాని, కే రమణయ్య, పొల్లా సుబ్రహ్మణ్యం,కాకర్ల వెంకటేశ్వర్లు, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పీసీపల్లి: పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు పొదిలి పొగాకు బోర్డుకు వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి పోరుబాటలో పాల్గొనేందుకు మండలం నుంచి నేతలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మాజీ సింగిల్ విండో చైర్మన్ పోలు జయరాంరెడ్డి, ఐటీ విభాగం నియోజకవర్గ కన్వీనర్ ఎల్ నరసింహారెడ్డి, జిల్లా కార్యవర్గసభ్యుడు కొండ్రు నరసింహారావు, నరాల కొండారెడ్డి, పిల్లి అంజిరెడ్డి, నర్సారెడ్డి, మాల్యాద్రి, వెంగల్‌రెడ్డి, అంజిరెడ్డి, నరాల మధు తదితరుల ఆధ్వర్యంలో తరలివెళ్లారు.

పామూరు: పొగాకు రైతులకు బాసటగా నిలిచేందుకే మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పొదిలో పోరుబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. మండలంలోని 25 గ్రామ పంచాయతీల పరధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం పొదిలిలో జగన్‌పోరుబాటకు పెద్ద సంఖ్యలో వాహనాలతో తరలివెళ్లారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ చాంద్‌బాషా, కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, తాతపూడి రాము, శ్రీరాం శ్రీను, గయాజ్, ఎంపీటీ నాయబ్, చెనికల శ్రీను, మిరియం రామారావు, పాలేటి ప్రేమ్‌కుమార్, రంగారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): పొగాకు రైతులకు మద్దతుగా పొదిలిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పోరుబాట కార్యక్రమానికి పార్టీ మండల అధ్యక్షుడు పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో నేతలు తరలివెళ్లారు. జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, ముత్యాల నారాయణరెడ్డి, దుగ్గిరెడ్డి జయరెడ్డి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు బి.వెంకటయ్య, పులి రామచంద్రారెడ్డి, మాల్యాద్రిరెడ్డి, అటేలయ్య, బత్తుల దేవరాజ్, మాల్యాద్రి, లక్ష్మిరెడ్డి, ఇర్లా బాలయ్య, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: పొగాకు రైతులకు మద్దతుగా పొదిలిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పోరుబాటకు మండలం నుంచి వైఎస్సార్ సీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. ఎంపీపీ గాయం సావిత్రి, పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, రైతు సంఘ అధ్యక్షులు శ్యామల సాంబిరెడ్డి, సర్పంచ్ సంఘ అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, జిల్లా అధికార ప్రతినిధి గాండ్ల పర్తి ఆదినారాయణరెడ్డి, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వేశపోగు గురుప్రసాదు,ఉపసర్పంచ్ ఏరువ వెంకటరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర నేతలు భారీగా తరలివెళ్లారు.

సింగరాయకొండ: పొదిలి పోరుబాటలో పాల్గొనేందుకు మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో నేతలు తరలివెళ్లారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మసనం వెంకట్రావు, పార్టీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, పార్టీ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సుల్తాన్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్కా కిరణ్‌కుమార్, మహిళా అధ్యక్షురాలు యనమల మాధవి, వాణిజ్య విభాగం అధ్యక్షుడు గాదంశెట్టి గుప్తా, మండల ఉపాధ్యక్షుడు గొల్లపోతు గోవర్ధన్, పాకనాటి రమణారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. జరుగుమల్లి మండల అధ్యక్షుడు పిన్నిక శ్రీనివాసులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నేతలు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు.

పొన్నలూరు: పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని మాజీ సీఎం జగన్ ఆధ్వర్యంలో చేపట్టిన పోరుబాట కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీ మండల కన్వీనర్ దుద్దుగుంట మల్లికార్జునరెడ్డి, జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు. ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, వైసీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి సిరిగిరి గోపాల్‌రెడ్డి, నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, మన్నెం చిన్న వెంకటేశ్వర్లు, కాటా మాధవరావు, కనపర్తి గోవిందమ్మ, మండల ఉపాధ్యక్షుడు కాటా మల్లికార్జునరావు తదితరుల ఆధ్వర్యంలో తరలివెళ్లారు.

టంగుటూరు: పొగాకు రైతులకు అండగా మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పొదిలిలో చేపట్టిన పోరుబాట కార్యక్రమానికి మండలం నుంచి పార్టీ నేతలు భారీగా తరలివెళ్లారు. పార్టీ మండల అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు ఆధ్వర్యంలో నేతలు తరలివెళ్లారు.

కొండపి: పొగాకు రైతులకు అండగా జగనన్న చేపట్టిన పోరుబాటకు మండలం నుంచి పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. మండల కన్వీనర్ బచ్చల కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు డాకా పిచ్చిరెడ్డి, రాష్ట్ర యూత్ వింగ్ జోనల్ ప్రెసిడెంట్ మారెడ్డి వెంకటాద్రిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, ఇంటలెక్చువల్ విభాగం అధ్యక్షుడు భువనగిరి సత్యనారాయణ, బీసీ సెల్ అధ్యక్షుడు యామవరపు వీర వసంతరావు, కల్చరల్ వింగ్ అధ్యక్షుడు ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షుడు షేక్ వన్నూరు, సీనియర్ నాయకులు వేముల రమేష్, మండవ మాలకొండయ్య, రామయ్య తదితరుల ఆధ్వర్యంలో శ్రేణులు భారీగా తరలివెళ్లాయి.


జరుగుమల్లి మండలం నుంచి తరలివెళ్లిన నాయకులు, కార్యకర్తలు


వెలిగండ్ల నుంచి తరలుతున్న రైతులు, పార్టీ శ్రేణులు


పోరుబాటకు పీసీపల్లి నుంచి బయలుదేరిన నేతలు


పొన్నలూరు నుంచి వెళ్లిన నాయకులు, కార్యకర్తలు


టంగుటూరు నుంచి తరలివెళుతున్న నేతలు


కొండపి నుంచి తరలివెళుతున్న నేతలు


సీఎస్‌పురం నుంచి తరలివెళుతున్న వైఎస్సార్ సీపీ నేతలు


పొగాకు రైతులకు అండగా పోరుబాటలో భాగంగా పొదిలికి వచ్చిన వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్, పార్టీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ, పీడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి

వైభవంగా పోలేరమ్మ తిరునాళ్లు


ప్రత్యేక అలంకరణలో పోలేరమ్మ తల్లి


ఆలయంలో మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

జరుగుమల్లి(సింగరాయకొండ): మండలంలోని కామేపల్లిలో ప్రసిద్ధి చెందిన పోలేరమ్మ తల్లి ఆలయంలో బుధవారం తిరునాళ్ల మహోత్సవాలు కనులపండువగా జరిగాయి. తిరునాళ్ల సందర్భంగా పోలేరమ్మ తల్లిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక వాయిద్య కళాకారుల ఆధ్వర్యంలో సింహవాహనంపై ఊరేగించారు. తిరునాళ్ల సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి బైరాగి వివరించారు.

మండలంలో భారీ వర్షం


కంభం కనిగిరి రహదారిలో నిలిచిన వర్షం నీరు

హనుమంతునిపాడు: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బుధవారం భారీ వర్షం కురిసింది. ఈ వర్షంతో కంభం కనిగిరి రహదారిలో మోకాలి లోతులో వర్షం నీరు నిలిచింది. ఈ వర్షం నిమ్మ తోటలకు, కూరగాయల తోటలకు, సాగున్న జామాయిల్ తోటలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని రైతులు చెప్తున్నారు.

పింఛన్లు రాకుండా అడ్డుకోవడం దారుణం


బాధిత వితంతువుతో కలిసి మాట్లాడుతున్న మనోజ్‌కుమార్

పొన్నలూరు: మండలంలో అర్హత కలిగిన వితంతువులకు పింఛన్లు రాకుండా కొందరు అధికార పార్టీ నేతలు అడ్డుకోవడం దారుణమని కొండపి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కనపర్తి మనోజ్‌కుమార్ అన్నారు. పొన్నలూరు బాప్టిస్ట్ నగర్‌కు చెందిన మంచికలపాటి కుమారి భర్త కృపారావు ఏడాది క్రితం అనారోగ్యంతో మరణించాడు. అయితే కృపారావుకు వచ్చే పింఛన్‌ని స్పౌజ్ పద్ధతి ద్వారా తనకు మంజూరు చేయాలని గత నెలలో దరఖాస్తు చేసుకుందన్నారు. అయితే స్థానికంగా ఉండే అధికార పార్టీ నాయకులు కావాలనే కుమారికి పింఛన్ రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. అధికారులపై ఒత్తిడి తెచ్చి మండలంలో అర్హత కలిగిన పేద వితంతువులకు పింఛన్లు రాకుండా అడ్డుకుంటూ రాజకీయ కక్ష సాధింపుకు పాల్పడుతూ కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నారని విమర్శించారు. బాధితుల తరుపున నిలబడి వారికి పింఛన్లు మంజూరై న్యాయం జరిగే వరకు జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి, కలెక్టర్


ప్రారంభోత్సవంలో మంత్రి, కలెక్టర్

కనిగిరిరూరల్: ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి డోలా వీరాంజనేయ స్వామి అన్నారు. కనిగిరిలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిలతో కలిసి పర్యటించారు. ఆధునీకరించిన సమీకృత బాలికల వసతి గృహాన్ని, ప్రభుత్వ ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లను ప్రారంభించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డీడీ లక్ష్మానాయక్, ఎస్‌సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, డీసీహెచ్ డాక్టర్ శ్రీనివాసనాయక్, సూపరింటెంట్ డాక్టర్ వెంకట సుబ్బయ్య, రాచమల్ల శ్రీనివాసులరెడ్డి, దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, ఎస్‌కే షరీఫ్, రీటా ఫయాజ్, టీ సురేంద్రరెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలు అమ్మఒడి లాంటివి

సీఎస్‌పురం(పామూరు): అంగన్‌వాడీ కేంద్రాలు అమ్మఒడి లాంటివని సీడీపీఓ కె.దేవకృపావరం అన్నారు. సీఎస్‌పురం, కంభంపాడు అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో బుధవారం అంగన్‌వాడీ పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సరళారెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

పామూరు: అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అర్థమయ్యే రీతిలో ఆటపాటలతో కూడిన విద్యా బోధన చేస్తారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎంవీఎస్.పార్వతి అన్నారు. మండలంలోని డీవీపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి అంగన్‌వాడీ కేంద్రాల ఆవశ్యకతను వివరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


సీఎస్‌పురంలో ర్యాలీ